# నేల వాలిన వంశ వృక్షం

## శతాధిక వృద్ధురాలు పోటు భద్రమ్మ(101) అస్తమయం





వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

భారతీయ సనాతన కుటుంబ వ్యవస్థకు ఆమె పెట్టింది పేరు.. ఉమ్మడి కుటుంబంలోని గొప్పతనం, అందులో ఉండే విలువలు అన్నీ తన రక్తం పంచుకుపుట్టిన బిడ్డలకు నేర్పి సమాజం పట్ల గౌరవాన్ని పెంచి పోషించిన మహిళా మణిగా గుర్తింపు పొంది.. జీవితాంతం అనేక మంది చేత అభినందనలు అందుకుని పదుల సంఖ్యలో మనువలు, మనవరాళ్లతో సంతోషంగా జీవిత పరమార్ధాన్ని అనుభవించిన పోటు భద్రమ్మ శుక్రవారం అస్తమయం అయ్యారు. వయోభారంతో బాధపడుతూ.. అనారోగ్యం మరింతగా జఠిలం కావడంతో కుటుంబ సభ్యులు ఆమెను బతికించుకునేందుకు చాలా ప్రయత్నాలు చేసినా కూడా మృత్యువుతో పోరాడి 101 ఏండ్ల వయసులో పోటు భద్రమ్మ తనువు చాలించారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కేశవపురం గ్రామానికి చెందిన పోటు భద్రమ్మ నూటొక్క ఏండ్లు ప్రశాంతమైన జీవితం గడిపారు. ఆమెకు ఇద్దరు (పోటు ఓంకారరావు, పోటు మురళి) కుమారులు ముగ్గురు (మేడ శాంత కుమారి వక్కంతుల రమాదేవి, వక్కంతులు లక్ష్మి భాయి) కుమార్తెలు ఉన్నారు. కాగా పోటు భద్రమ్మకు మనవాళ్లు ముని మనవళ్లు, మనవరాళ్లు





కలిపి మొత్తం 72 మంది వరకూ ఉండటం విశేషం. పోటు భద్రమ్మ మృతికి ఆమె అతి పెద్ద కుటుంబం కన్నీటిలో మునిగిపోయింది. మనవళ్లు పోటు చక్రధర్ శ్రీధర్ సంపత్ కుమార్ వినయ్ తమ సంతాపం తెలిపారు. ఆమె మృతి కుటుంబానికి తీరనిలోటన్నారు.